# మన బలగం

సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

15-12-2024 ఆదివారం పేజీలు 4 www.manabalagam.com




## విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

### ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

ముధోల్, డిసెంబర్ 14 (మన బలగం): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తెలిపారు. భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ మహాత్మా జ్యోతిబాపూలే (జామ్ గావ్) స్కూల్‌ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన ఉండాలన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని, అందుకు తగిన విధంగా విద్యా ఫలితాలు ఉండాలన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థుల్లో పౌష్టికాహారలోపం ఉండకుండా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనే క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను తప్పనిసరిగా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తన పరిశీలనలో తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కిచెన్‌ను పరిశీలించి వంట సరుకుల నాణ్యత, కోడిగుడ్ల పరిమాణం, చిక్కీలను, భోజనం నాణ్యతను, కిచెన్‌లో పరిశుభ్రతను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతోపాటు వండిన ఆహారం పరిమాణాన్ని ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆహారం వండే విధానం, మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అని

మిగతా 2లో..



## సంక్షేమానికి పెద్ద పీట

### విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, డిసెంబర్ 14 (మన బలగం): కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన సందర్భంగా ధర్మపురి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల, మైనార్టీ పాఠశాల, అదే విధంగా ధర్మపురి మండలంలోని మగ్గిడి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలను పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టికి, సంబంధిత శాఖ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..




# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా

# కామన్ డైట్ కార్యక్రమం

### విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం

### గంగాపూర్ వాగుపై వంతెన నిర్మాణానికి భూమిపూజ

### జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క

కడెం, డిసెంబర్ 14 (మన బలగం): రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్సీ దండే విఠల్, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌లతో కలిసి మంత్రి పాల్గొని, విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలోని స్టోర్ రూంను సందర్శించి, కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్నబియ్యం, విజయ డెయిరీ పాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్‌లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించి మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్‌ను ప్రారంభించిందని తెలిపారు. వసతిగృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా, ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి

మిగతా 2లో..



# సెల్లర్లను పార్కింగ్ కోసం వాడుకోవాలి

**నిర్మల్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్**



నిర్మల్, డిసెంబర్ 14 (మన బలగం): నిర్మల్ పట్టణంలోని వ్యాపార సముదాయాలు, ఇతర నిర్మాణాల వారు సెల్లర్లను ఎట్టి పరిస్థితులలో అద్దెలకు ఇవ్వకూడదని, కచ్చితంగా వాటిని పార్కింగ్ నిమిత్తమై ఉపయోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ ఖమర్ అహ్మద్ సూచించారు. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, ఇతర కారణాల దృష్ట్యా ప్రజా ఫిర్యాదుల మేరకు దుకాణ సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన సెల్లర్లను గుర్తించామని తెలిపారు. ఇప్పటికే నిర్మల్ పట్టణంలోని ఆయా అంతర్గత ప్రధాన రహదారులలో ఉన్న దుకాణ సముదాయాలు ఇతర నిర్మాణాల సెల్లర్లను గుర్తించి 50కి పైగా నోటీసులను జారీ చేసామని తెలిపారు. సంబంధిత దుకాణ సముదాయాలు, నిర్మాణాలు ఉన్న ప్రాంతాలకు సంబంధించి ఉన్న వ్యాల్యూ ఆధారంగా 25 శాతం జరిమానాలు వేయవలసి వస్తుందని హెచ్చరించారు. సెల్లర్లను సంబంధిత వాహనాలు ఇతర వాహనాలను పార్కింగ్ చేసేందుకు మాత్రమే ఉపయోగించుకోవడంతో పాటు సదరు దుకాణ సముదాయాలలో మరుగుదొడ్లు మూత్రశాలలు స్థానికంగా ఉండేలా నిర్మాణదారులు, యజమానులు చూసుకోవాలని ఆదేశించారు. ప్రధాన, అంతర్గత రహదారులకు ఆనుకొని ఉన్న దుకాణ సముదాయాలు, ఇతర నిర్మాణాలలో నిర్మించుకున్న సెల్లర్లను గుర్తించి తగిన విధంగా జరిమానాలు వేయడంతో పాటు సెల్లర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# వ్యవసాయరంగ అభివృద్ధికి కృషి

**ధర్మపురి ఎమ్మెల్యే**

**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



ధర్మపురి, డిసెంబర్ 14 (మన బలగం): వ్యవసాయరంగ అభివృద్ధికి కృషిచేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ జైనా అధ్యక్షులు సొల్లు నరేశ్ ఆధ్వర్యంలో జైనాలో శనివారం పెట్రోల్ పంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతులకు అన్ని వేళలా సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఏలాల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సీహెచ్ మనోజ్ కుమార్, ధర్మపురి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, ప్రజా ప్రతినిధులు సంఘనబట్ల దినేశ్, సొల్ల భీమయ్య, పులిశెట్టి మల్లేశం, సర్పంచులు ఎంపీటీసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఉపాధ్యక్షులు మూల మోహన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుక్కల చిన్న గంగారెడ్డి, సాయిని లక్ష్మి లచ్చయ్య, సౌడం రాజయ్య, కళ్ళేపు లక్ష్మి, మాధవ రెడ్డి, తాడుక తిరుపతి, బుఖ్య రాజమౌళి, దండవేణి గంగమల్లయ్య, చిగిరి జలపతి, సముద్రాల సత్తయ్య, సహకార సంఘం సీఈవో బలమురి సాగర్ రావు, సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆక్యుప్రెషర్ క్యాంప్

ధర్మారం, డిసెంబర్ 14 (మన బలగం): అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ జాయింట్ ట్రెజరర్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ సహకారంతో మహాలక్ష్మి హాస్పిటల్ ధర్మారంలో వారం రోజులుగా కొనసాగుతున్న ఆక్కు ప్రెషర్ క్యాంప్ శనివారం ముగిసింది. రోజుకు 20 మంది చొప్పున దాదాపు 250 మందికి పైగా ఉచిత ట్రీట్మెంట్ రాజస్థాన్ థెరపిస్ట్ డాక్టర్ల బృందం చేత వైద్యం అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొల్లం మల్లేశం, పీఆర్వో కందుల సతీశ్, ఎండీ బాబా గౌరవ సభ్యులు బెక్కం అశోక్, వేముండ్ల సుభాష్ పాల్గొన్నారు.

## కొత్త మెనూ పథకంతో విద్యార్థులకు ప్రయోజనం

**జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

నిర్మల్, డిసెంబర్ 14 (మన బలగం): విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం కొత్త మెనూ విధానాన్ని తీసుకొచ్చిందని జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శనివారం నిర్మల్ పట్టణంలోని రామ్‌నగర్ ఆశ్రమ బాలిక పాఠశాలలో ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న కొత్త మెనూ పథకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీదునిచ్చి విషయ పరిజ్ఞానాలని అందించేందుకు కామన్ డైట్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ అధికారులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అంబాజీ, కౌన్సిలర్ రఘువీర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాచమార్గం

ధర్మపురి, డిసెంబర్ 14 (మన బలగం): రాజీ మార్గమే రాచమార్గమని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి శ్యాంప్రసాద్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని ధర్మపురి కోర్టులో కక్షిదారులు రాజీపడి 444 కేసులు పరిష్కారం అయ్యాయి. కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రౌతు రాజేశ్, గౌరవ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రామడుగు రాజేశ్, అలుక వినోద్ గూడ జితేందర్ రెడ్డి, సంబరాజుల కార్తీక్ జాజాల రమేశ్, ఇమ్మడి శ్రీనివాస్, ఓరగంటి చంద్రశేఖర్, కస్తూరి శరత్, సుంకే రాజు, కలమడుగు కీర్తి, కోర్టు సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్లాక్ బెల్టుల ప్రదానం

ధర్మారం, డిసెంబర్ 14 (మన బలం): డ్రాగెన్ స్క్వాడ్ అకాడమి ఆధ్వర్యంలో ధర్మారం మండలం ఖిలవనపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బ్లాక్ బెల్ట్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని కరాటే విద్యార్థులకు బ్లాక్ బెల్ట్‌లను ప్రదానం చేసారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

పేరు తేవాలని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇక నుంచి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని, కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు.

**దశాబ్దాల కల నెరవేరుతున్న వేళ**

దశాబ్దాలుగా రహదారి సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న గిరిజన గ్రామాలకు రహదారి ఏర్పడి వారి కల నెరవేర నుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. కడెం మండలం గంగాపూర్ వాగుపై రూ.22 కోట్ల 15 లక్షలతో నూతనంగా నిర్మించనున్న వంతెన నిర్మాణానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, వంతెన నిర్మాణానికి దశాబ్ద కాలంగా ఎదురుచూసిన గిరిజన ప్రజల కలను ప్రజా ప్రభుత్వం సహకారం చేసిందని అన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన లబిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించాలన్నారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను తెలియజేయాలని, భోజనానికి ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. విద్యా కానుక కింద అందించిన బ్యాగ్‌లు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందరికీ అందాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను గురించి విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖాధికారులు తరచూ తమ పరిధిలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయాలని సూచించారు.

# సంక్షేమానికి పెద్ద పీట

(మొదటి పేజీ తరువాయి)

3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు నెలకు 950గా ఉన్న డైట్ చార్జీలను 1330గా మరియు 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నెలకు 1100గా డైట్ చార్జీలను 1540గా ఇంటర్ నుంచి పీజీ వరకు 1500గా ఉన్న డైట్ చార్జీలను 2100గా పెంచిందని తెలిపారు. కాస్మొటిక్ చార్జీలను భారీగా పెంచిందన్నారు. గత ప్రభుత్వంలో గురుకులాలను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల గురించి పట్టించుకోలేదని, గెలువక ముందు మేము హాస్టల్‌కు వస్తే కనీసం లోపలికి అనుమతించలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంలో వారి కాస్మొటిక్ మరియు డైట్ చార్జీలను పెంచిన సందర్భంగా ఈ రోజు విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. అదే విధంగా పాఠశాలలకు సంబంధించి కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని, విద్యార్థులకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.